www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# 19న ఇండస్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**అత్యధిక సదుపాయాలతో ఆర్థోపెడిక్ సేవలు**

**డాక్టర్లు మదన కుమార్ రెడ్డి, స్నేహ రెడ్డి**




**అనంతపురం,జూలై16.అక్షర టైమ్స్:–** ఆర్థోపెడిక్ కు సంబంధించి అత్యాధునిక సౌకర్యాలతో ఈ నెల 19వ తేదీన అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్డు లోని టీవీఎస్ షోరూం పక్కన ఇండస్ హాస్పిటల్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించినందుకు చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి ఎం.ఎస్ (అర్థో), మేనేజింగ్ డైరెక్టర్ స్నేహ రెడ్డి (ఎం.బీ.ఏ సీఎఫ్ఏ) తెలిపారు. ఇండస్ట్ హాస్పిటల్లో గురువారం డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి, స్నేహ రెడ్డి లు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇండస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆర్థోపెడిక్ విభాగాలతో అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ఇతర ఆసుపత్రుల్లో మోకాళ్ళ మార్పిడి చేయడానికి దాదాపు 3 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఇండస్ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటుగా ఉండే ధరకు మాత్రమే మోకాలు మార్పిడి ఆపరేషన్ చేస్తామన్నారు. ఇండియాలోనే ప్రముఖ ఆసుపత్రిలో విధులు నిర్వహించిన అనుభవం డాక్టర్ మదన్ కుమార్ రెడ్డికి ఉందన్నారు. ఆర్థోపెడిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి శాశ్వత పరిష్కారం అందుతుందన్నారు. డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి భారత దేశంలోనే మోకాలికిష్టకు అత్యంత ప్రసిద్ధి చెందిన సన్ షైన్ హాస్పిటల్ లో ఫెలోషిప్ పూర్తి చేశారన్నారు. అనంతపురం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి, స్నేహ రెడ్డిలు కోరారు.

# రాయలసీమకు లైఫ్‌లైన్ హంద్రీనీవా

**అదనపు జలాలే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ**

**ఈనెల 19న కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులు పరిశీలన**

**ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి**

**అనంతపురం,జూలై16.అక్షర టైమ్స్:–** కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు లైఫ్‌లైన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయలసీమకు అదనపు జలాలే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతల పథకం, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైందన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతతో పాటు మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులను అన్ని జిల్లాల్లో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీలు అధ్యయనం చేసి అదనపు జలాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. వాస్తవానికి హంద్రీనీవా ద్వారా 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల జనాభాకు తాగునీరు అందాల్సి ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో హంద్రీనీవాకు రూపకల్పన చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండ వద్ద 40 టీఎంసీలకు శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత 1999లో ఆత్మకూరు వద్ద 5 టీఎంసీలకు కుదించిన విషయాన్ని గుర్తు చేశారు. 2004 వరకు హంద్రీనీవా పనులు ముందుకు సాగలేదని, వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక 2005లో 5 టీఎంసీల జీవో రద్దు చేసి 40 టీఎంసీల సామర్థ్యంతో పనులు శరవేగంగా చేపట్టారని తెలిపారు. దాని ఫలితంగానే 2012లో కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా జీడిపల్లికి వచ్చాయని అన్నారు. చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగానే నికర జలాలు లేకుండా మిగులు జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3850 కోట్లతో పనులు చేశామని గొప్పలు చెబుతున్నారని, కానీ అనుకున్న మేరకు నీళ్లు రాలేదన్నారు. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీళ్లు తరలిస్తుండడం వల్ల సీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవాను 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టి టెండర్లు కూడా పూర్తి చేశామన్నారు. ఆలోగా ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో మళ్లీ చంద్రబాబు 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారన్నారు. తక్కువ సమయంలోనే 51 టీఎంసీలు తెచ్చామని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవ పరిస్థితి అలా లేదని తెలిపారు. నిజంగా 3850 క్యూసెక్కులు వచ్చి ఉంటే 170 రోజుల్లోనే 51 టీఎంసీలు వస్తాయని, మరి 242 రోజులు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. పైగా హంద్రీనీవా ప్రధాన కాలువను కుదించి బ్రాంచ్ కెనాళ్లను పెంచడం గతంలో ఎక్కడా జరగలేదని తెలిపారు. హంద్రీనీవా లైనింగ్ పనుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయినట్లు చెప్పారు. హంద్రీనీవా పనుల విషయంలో అంచనాలు పెరగడం తప్పితే ఫలితాలు ఆశించిన



స్థాయిలో రావడం లేదన్నారు. ఈ క్రమంలోనే ఈనెల 19వ తేదీన హంద్రీనీవా పనులను కూడేరు మండలం చోళసముద్రం వద్ద పరిశీలించనున్నట్లు చెప్పారు. ఇదే తరహాలో గ్రేటర్ రాయలసీమ వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిశీలన ఉంటుందన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తీసుకురావడం వల్లే రాయలసీమకు మేలు జరుగుతుందన్నారు. హంద్రీనీవా కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా శ్రేయస్సు గురించి ఆలోచించాలని కోరారు. గ్రేటర్ రాయలసీమ నీటి ప్రాజెక్టులు, రాయలసీమ లిఫ్ట్ కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ఆల్మట్టి, అప్పర్ భద్ర, తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల కారణంగా రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా విషయంలో ఆదిలోనే గొంతునొక్కే ప్రయత్నాలను గతంలో చంద్రబాబు చేశారని, అందులో భాగంగానే 40 టీఎంసీల సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు కుదించారని గుర్తు చేశారు. హంద్రీనీవా నీళ్లు కుప్పంకు వెళ్లకపోతే అసలు ఈ ప్రాజెక్టు గురించే చంద్రబాబు

# జిల్లాలో చరిత్ర సృష్టించిన గుడిబండ రవీంద్ర విద్యానికేతన్ పాఠశాల

**ఐదు షైనింగ్ స్టార్ అవార్డులు సాధించిన ఏకైక పాఠశాల**

**గుడిబండ,జూలై16.అక్షర టైమ్స్:–** శ్రీ సత్యసాయి జిల్లాలో గుడిబండకు చెందిన శ్రీ రవీంద్ర విద్యానికేతన్ ఇ.ఎం. ఉన్నత పాఠశాల 2025--26 విద్యాసంవత్సరపు ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి జిల్లాలో చరిత్ర సృష్టించింది. జిల్లాలోనే అత్యధికంగా ఐదు "షైనింగ్ స్టార్ అవార్డులు" అందుకున్న ఏకైక పాఠశాలగా నిలిచి గుడిబండకు గర్వకారణమైంది. ఈ విజయానికి విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల నిరంతర సహకారమే ప్రధాన కారణమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటగలరని ఈ విజయం మరోసారి నిరూపించిందని పేర్కొంది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్న విద్యార్థులు ఎన్. ప్రేక్ష (ఓసి), ఎల్. జీవిత (బీసీ), ఎం. యశ్వంత్ కుమార్ (బీసీ), ఎల్. వెన్నెల బాయి (ఎస్టీ), ఎస్.ఎన్. అర్చన (ఎస్సీ) తమ ప్రతిభతో పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించి వారి భవిష్యత్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అందించిన మార్గదర్శకత్వం, మీడియా ప్రోత్సాహం పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడిందని యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. "నాణ్యమైన విద్యతో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని పాఠశాల యాజమాన్యం పునరుద్ఘాటించింది.



ఎస్.ఎన్ అర్చన (ఎస్.సి)



ఎం. యశ్వంత్ కుమార్ (బిసి)



ఎల్. జీవిత (బిసి)



ఎన్. ప్రేక్ష



ఎల్. వెన్నెల బాయి (ఎస్టీ)

# ఇజితిమా నిర్వహణకు సహకరించండి

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జిను కలసిన ముస్లిం మతపెద్దలు**

**ధర్మవరం నవంబరు ఇజితిమా విజయవంతానికి సహకారం అందిస్తాం: హరీష్ బాబు**

**ముస్లిం మతపెద్దలతో సమావేశం..**

**మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ**

**ధర్మవరం,జూలై16.అక్షర టైమ్స్:–** ధర్మవరం పట్టణంలో ఈ ఏడాది నవంబరు నెలలో నిర్వహించనున్న ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి ఇజితిమా (ధార్మిక సమ్మేళనం) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సహకారం అందించాలని ముస్లిం మతపెద్దలు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబును కోరారు. ఈ సందర్భంగా గురువారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీయే కార్యాలయంలో ధర్మవరం, కదిరి ప్రాంతాలకు చెందిన ముస్లిం మతపెద్దలు హరీష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఇజితిమా నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ.. నవంబరు నెలలో ధర్మవరం పట్టణంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి ఇజితిమా రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధార్మిక సమ్మేళనంలో ప్రముఖ ఇస్లామీయ మతగురువులు పాల్గొని ఖుర్ఆన్, హదీస్, నైతిక విలువలు, ఆధ్యాత్మిక జీవనం, సమాజంలో శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం వంటి అంశాలపై బోధనలు చేస్తారని వివరించారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది ముస్లింలు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉన్నందున, కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం ద్వారా అవసరమైన సహకారం అందించాలని కోరారు. వారి వినతిని సానుకూలంగా స్వీకరించిన హరీష్ బాబు మాట్లాడుతూ..ధర్మవరం ఎల్లప్పుడూ అన్ని మతాలను సమానంగా గౌరవించే సంస్కృతికి నిలయమని అన్నారు. ప్రతి మతానికి చెందిన ధార్మిక కార్యక్రమాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి



సత్యకుమార్ యాదవ్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. ఇజితిమా నిర్వహణకు సంబంధించి అవసరమైన అంశాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా అందించగల సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ ధార్మిక సమ్మేళనం విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని హరీష్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ధర్మవరం, కదిరి ప్రాంతాలకు చెందిన ముస్లిం మతపెద్దలు, ఇజితిమా నిర్వాహకులు, ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పరిటాల సునీత

**ఆసుపత్రి పరిశుభ్రంగా, వైద్యులు అందుబాటులో ఉండాలన్న ఎమ్మెల్యే సునీత**

**పలు సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన వైద్యులు, సిబ్బంది**

**శ్రేయోభిలాషుల కుటుంబానికి పరామర్శ, ప్రజల నుంచి వినతుల స్వీకరణ**





**అనంతపురం,జూలై16.అక్షర టైమ్స్:–** రామగిరి మండలం పేరూరు ప్రాజెక్టు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం ఆమె ఆసుపత్రికి వెళ్లగానే.. అక్కడున్న వైద్యులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, రోగులకు అందుతున్న చికిత్సలను పరిశీలించారు. ఆసుపత్రితో పాటు పరిసరాల్ని పరిశీలించి.. వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వైద్యులు సమయానికి రావాలన్నారు. రోగులతో మర్యాదపూర్వకంగా ఉండాలని.. పెద్ద సమస్య ఉంటే తప్ప.. ఇతర హాస్పిటల్స్ కు రెఫర్ చేయవద్దన్నారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో ఉన్న సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మసీ (మెడిసిన్స్) నిర్వహణ కోసం ప్రత్యేకంగా గది, వైద్యం కోసం వచ్చిన వారికి తగినన్ని బెడ్లు లేకపోవడం, నీటి సమస్యను ఎమ్మెల్యేకి వివరించగా వాటిని పరిష్కరిస్తామన్నారు. అనంతరం కంబదూరు మండలం రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన కుటుంబ శ్రేయోభిలాషి పెద్ద వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే సునీత ఆయన నివాసానికి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ తర్వాత వెంకటాపురంలోని తన కార్యాలయానికి వివిధ కారణాలు సమస్యలు నిమిత్తం వచ్చిన వారితో సమావేశమయ్యారు. వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా జవనడుకు రంగ యాదవ్ ఎంపిక

**రాయలసీమ కన్వీనర్ అమర్ యాదవ్ ప్రకటన**

**జేఏసీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నూతన జిల్లా అధ్యక్షుడు**



**మడకశిర,జూలై16.అక్షర టైమ్స్:–** ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా గుడిబండ మండలం పరిధిలో జవనడుకు గ్రామానికి చెందిన రంగ యాదవ్‌ను నియమించినట్లు జేఏసీ రాయలసీమ కన్వీనర్ అమర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జవనడుకు రంగ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జేఏసీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని, వారి హక్కుల సాధనకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. అన్ని విద్యార్థి సంఘాలు ఐక్యంగా ఏర్పడి జేఏసీ ద్వారా తనను సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డి.వి. కృష్ణా, రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తన్న, రాయలసీమ కన్వీనర్ అమర్ యాదవ్‌తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో సమిష్టిగా కృషి చేస్తామని రంగ యాదవ్ తెలిపారు.


# గుడిబండలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

**ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని నాయకుల పిలుపు**



**గుడిబండ, జూలై 16. అక్షర టైమ్స్:–** గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు, మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గుడిబండ మండలంలో ఇప్పటివరకు 99.1 శాతం నమోదు పూర్తయిందని, మిగిలిన నమోదును ఈ నెల 24వ తేదీలోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును జూలై 24 వరకు పొడిగించిన నేపథ్యంలో, ప్రతి బూత్‌లో ఇంకా నమోదు కాని ఓటర్లను గుర్తించి సంబంధిత బీఎల్‌ఓలతో సమన్వయం చేసుకుని పార్టీ బీఎల్‌ఏలు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో 100 శాతం నమోదు పూర్తయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుడిబండ మండల టీడీపీ అధ్యక్షుడు డి.ఎన్. లక్ష్మీ నరసప్ప, గుడిబండ సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్పతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయం రథం నిర్మాణానికి రూ.5116 వితరణ



**అనంతపురం,జూలై16.అక్షర టైమ్స్:–** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం రథం నిర్మాణానికి 5116 రూపాయలు వితరణ చేశారు. బోయ వీధిలోని శ్రీ కుంటెమ్మ దేవి ఆలయ నిర్వాహకులు నాగరత్నమ్మ, రాములు ఆలయానికి సేవ చేస్తూ ఉన్నారు. ట్రస్ట్ సభ్యులు కల్లమడి రవీంద్రనాథ్ వారి సతీమణి రమాదేవి వారి మనవరాలు చిరంజీవి ఆశ పుట్టినరోజు సందర్భంగా ఆలయం వారు అమ్మవారికి చక్క రథము చేయడం కొరకు నగదు 5116 రూపాయల తోపాటు 20 రకాల నిత్యవసర వస్తువులు ఇచ్చారు. అలాగే అమ్మవారికి చీర గాజులు పసుపు కుంకుమలు ఇవ్వడం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. దేవుడికి చేసే సేవ వల్లనే సమాజానికి శ్రేయస్సు దక్కుతుందన్నారు. పేదలకు చేసే సేవ, దేవుడికి సహాయం చేయటంతో సమానమన్నారు. సహాయం లోనే దైవత్వం ఉందని చెప్పారు. దేవుడు మనకు ఇచ్చిన కొంతలో ఏదో ఒక రూపంలో అపదలోను, అవసరంలోను ఉన్న వారికి సహాయం చేయాలని కోరారు. ప్రజలు నిత్యం సుఖశాంతులతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతను చాటుకున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు



**ధర్మవరం,జులై16.అక్షర టైమ్స్:–** పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మరోసారి తమ మానవతను చాటుకున్నారు. వివరాలకు వెళితే కాయగూరల మార్కెట్ వద్ద గల చర్చి వద్ద ఒక ఆవు దూడ కాలిగిట్టకు తీవ్రమైన గాయమై లేవలేని పరిస్థితిలో ఉంది. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రమోటర్ గ్రూప్ మెంబర్ పళ్లెం జనార్ధన, కోశాధికారి చల్లా చంద్రశేఖర్ అక్కడికి చేరుకొని, ప్రాథమికంగా గాయాన్ని శుభ్రం చేసిన తర్వాత ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి ఆటో ద్వారా తీసుకెళ్లి అక్కడ వైద్యుని ద్వారా వైద్య చికిత్సలను అందించారు. తిరిగి తన అమ్మ గోమాత వద్దకు ఆ దూడను చేర్చారు. కానీ ఆ గోమాత (ఆవు) సహాయం చేసిన వారి ఇరువురిని ఎంతో ఆప్యాయంగా దగ్గరికి వెళ్లిన వైనం అందరినీ ఆకట్టుకుంది. దీంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మరోసారి తన మానవతాలు చాటు కొనడంతో ప్రజలు పలువురు సంస్థలు అభినందించారు.

# ప్రత్యేక విద్యుత్ అదాలత్ ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోండి

## విద్యుత్ శాఖ డిప్యూటీ డిఈఈ లక్ష్మీనరసింహారెడ్డి



**ధర్మవరం,జూలై16.అక్షర టైమ్స్:–** ప్రత్యేక విద్యుత్ అదాలతో వినియోగదారులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ డిప్యూటీ.డిఈఈ లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ పుట్టపర్తి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాములు ఆదేశాల మేరకు జూలై 17 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నియోజకవర్గంలోని బత్తలపల్లి లో 33/11 కెవి సబ్ స్టేషన్ సెక్షన్ ఆఫీసర్ వారి కార్యాలయము నందు ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం, ధర్మవరం రూరల్ మండలాలకు సంబంధించి ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ రిటైర్డ్ జడ్జ్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు మధు కుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి వారు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి సిజిఆర్ఎఫ్ సంబంధించిన అధికారులు, సిబ్బంది ఈ అదాలత్ లో హాజరవుతారని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ వినియోగదారుల యొక్క పరిష్కారము కాని దీర్ఘకాలిక సమస్యలను రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియజేయవచ్చునని వారు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తాళం వేసిన ఇంటికి పోలీసుల భరోసా

## ప్రజల భద్రతే.. పోలీసుల బాధ్యత

## ఎల్హెచ్ఎంఎస్ (హానమీ)తో నిశ్చింత జీవితం

## ఎస్పీ సతీష్ కుమార్ వినూత్న ఆలోచనను ధర్మవరం ఒకటవ పట్టణ సీఐ రెడ్డప్ప సమర్థవంతంగా అమలు

## ధర్మవరం పట్టణ ప్రజల ప్రశంసలు



**ధర్మవరం,జులై16.అక్షర టైమ్స్:–** ధర్మవరం ప్రజల ఆస్తుల భద్రతకు పెద్దపీట వేస్తూ శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు శాఖ అమలు చేస్తున్న ఎల్హెచ్ఎంఎస్

(LHMS) (Locked House Monitoring System) కార్యక్రమం ప్రజల నుంచి విశేష ఆదరణ పొందుతోంది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దూరదృష్టితో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమాన్ని ధర్మవరం ఒకటవ పట్టణ పరిధిలో సీఐ రెడ్డప్ప తన సిబ్బందితో విజయవంతంగా అమలు చేస్తున్నారు.ఇంటికి తాళం వేసి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రోజులు బయటకు వెళ్లే కుటుంబాలు పోలీసులకు సమాచారం అందిస్తే, ఆ ఇళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారు. దీంతో చోరీలు, ఇతర అవాంఛనీయ ఘటనలను నివారించడంతో పాటు ప్రజల్లో భద్రతాభావం మరింత పెరుగుతోంది సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యే పోలీసింగ్‌ను అందించాలనే ఎస్పీ సతీష్ కుమార్ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోంది. ఆ ఆశయాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ధర్మవరం ఒకటవ పట్టణ సీఐ రెడ్డప్ప తన విధి నిర్వహణలో నిబద్ధతను చాటుకుంటున్నారు. ప్రజల రక్షణే లక్ష్యంగా శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమం రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు కూడా తమ ఇళ్ల భద్రత కోసం ఈ సేవలను వినియోగించుకుని పోలీసులతో సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# తాగునీటి సరఫరాకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి

## పార్నపల్లి డ్యాం నుంచి ధర్మవరం వరకు విద్యుత్ లైన్లపై ప్రత్యేక పర్యవేక్షణ

## రైతుల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యల పరిష్కారానికి హరీష్ బాబు సమీక్ష



**ధర్మవరం,జూలై16.అక్షర టైమ్స్:–** ధర్మవరం పట్టణ ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, నీటి సరఫరా సమయంలో విద్యుత్ అంతరాయాల కారణంగా ఏర్పడుతున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు అధికారులను కోరారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు, సూచనల మేరకు గురువారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మున్సిపల్ మరియు విద్యుత్ శాఖ అధికారులతో హరీష్ బాబు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మవరం మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయికృష్ణ, డిప్యూటీ ఇంజనీర్ వీరేష్, విద్యుత్ శాఖ ఈఈ శివరాముడు పాల్గొన్నారు. ధర్మవరం పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యలు, నీటి సరఫరాకు విద్యుత్ అంతరాయాల వల్ల కలుగుతున్న ఇబ్బందులు, అలాగే రైతులకు అవసరమైన విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలపై హరీష్ బాబు అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ధర్మవరం పట్టణానికి ప్రధానంగా పార్నపల్లి డ్యాం నుంచి నీటి సరఫరా జరుగుతున్నందున, డ్యాం నుంచి నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు, సరఫరా మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని హరీష్ బాబు అధికారులకు సూచించారు. తాడిమర్రి మండల పరిధిలోని దాడితోట, బత్తలపల్లి మండలంలోని తంబాపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మార్గాలను ప్రత్యేకంగా పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా నీటి సరఫరా వ్యవస్థకు విద్యుత్ అందించే మార్గాల్లో విద్యుత్ పెట్రోలింగ్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలని హరీష్ బాబు సూచించారు. విద్యుత్ స్తంభాలు, లైన్లకు సమీపంలో పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలు, జంగిల్ వంటి వాటి కారణంగా విద్యుత్ లైన్లకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాలను చేపట్టి విద్యుత్ లైన్లను సురక్షితంగా ఉంచాలని అధికారులను కోరారు. నీటి సరఫరా సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఏదైనా సాంకేతిక లోపం లేదా విద్యుత్ అంతరాయం ఏర్పడిన వెంటనే స్పందించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని హరీష్ బాబు తెలిపారు. నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన విద్యుత్ సరఫరా మార్గాలను ముందుగానే గుర్తించి, వాటిపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలు, పైపులైన్లకు సంబంధించిన ఇబ్బందులు, నీటి సరఫరాలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని హరీష్ బాబు సూచించారు. రైతులకు అవసరమైన విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలపై కూడా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, మరమ్మతులు, సామర్థ్య పెంపు వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని హరీష్ బాబు సూచించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# కదిరి ఏరియా ఆసుపత్రికి ఆధునిక రూపు - అభివృద్ధి గ్రీన్ సిగ్నల్

## హెచ్ డిఎస్ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట కీలక నిర్ణయాలు

## అన్న క్యాంటీన్, శాశ్వత పార్కింగ్, మాస్టర్ లేఅవుట్‌కు ప్రాధాన్యం




**కదిరి,జూలై16.అక్షర టైమ్స్:–** కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆధునిక వైద్య సేవలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్డీస్ ) సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని, ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రికి ప్రతిరోజూ వందలాది మంది రోగులు, వారి కుటుంబ సభ్యులు వస్తున్న నేపథ్యంలో వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో పేదలు, నిరుపేదలకు తక్కువ ధరలో భోజనం అందేలా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే రోగులు, వారి బంధువులు ఎదుర్కొంటున్న వాహనాల పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక పార్కింగ్ స్థలం అభివృద్ధి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రి విస్తరణకు అనుగుణంగా సమగ్ర లేఅవుట్ (మాస్టర్ ప్లాన్) సిద్ధం చేయాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడితేనే ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని వసతులతో కూడిన ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కందికుంట అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం మరింత పెరిగేలా వైద్య సేవల నాణ్యత, పారిశుద్ధ్యం, రోగులకు అందే సౌకర్యాల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్డీవో కళావతి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హుస్సేన్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా ఫ్రైడే డ్రైడే

## ప్రతి గ్రామం డెంగ్యూ మలేరియాను అరికట్టాలి



**రాయదుర్గం,జూలై16.అక్షర టైమ్స్:–** జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో మలేరియా సబ్ యూనిట్ అధికారి సి. నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షతన హెల్త్ అసిస్టెంట్ల నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అవులదొట్ల సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. రాజేంద్ర ప్రసాద్, రాయదుర్గం ప్రోగ్రాం ఆఫీసర్ డా. రమేష్, ఎంపీహెచ్ఈఓ రామాంజనేయులు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసినప్పుడే దోమల పెరుగుదలను అరికట్టి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం వారానికి ఒకరోజు నీటి పాత్రలను పూర్తిగా ఖాళీ చేసి, వాటిని బ్రష్ లేదా కొబ్బరి పీచుతో రుద్ది శుభ్రం చేసి, కనీసం 30 నిమిషాలు ఎండలో ఆరబెట్టి, తిరిగి శుభ్రమైన నీటితో నింపి మూత పెట్టే అలవాటు చేసుకోవాలని సూచించారు.డా. రమేష్ మాట్లాడుతూ, జ్వరం వచ్చిన ప్రతి వ్యక్తి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని, దోమల నియంత్రణలో ఆరోగ్య శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని తెలిపారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి సి. నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల నివారణకు క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడం, ఇంటింటా లార్వా సర్వేలు నిర్వహించడం, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాయదుర్గం అర్బన్, గుమ్మగట్ట, ఎర్రగుంట, హీరేహాళ్, శ్రీధరగట్ట, డి. హొన్నూరు, గరుడచేడు, బొమ్మనహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ అదనపు తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలి

## ఎంఈఓ లు రాజేశ్వరి దేవి,గోపాల్ నాయక్



**ధర్మవరం,జులై16.అక్షర టైమ్స్:–** పట్టణము, గ్రామీణ ప్రాంతాలలో గల ప్రభుత్వ, మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు అదనపు తరగతులను నిర్వహించాలని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. వారు మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆదేశాల మేరకు ఈ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఈ తరగతులు జులై 13 వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు కేటాయించిన యాక్షన్ ప్లాన్ ప్రకారం జరగాలని తెలిపారు. ఈ అదనపు తరగతులు నిర్వహించుటలో హెడ్మాస్టర్లు కీలకపాత్ర వహించాలి. ఎక్కడా ఎటువంటి ఫిర్యాదులు అందకుండా తల్లిదండ్రుల సహకారంతో విజయవంతం అయ్యేలా చూడాలని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పిల్లలు ప్రతి పాఠశాలలో నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులలో మూడు గ్రూపులుగా విడదీసి, ఉత్తమ విద్యను అందించేలా కృషి చేయాలని తెలిపారు. డల్లర్స్ విద్యార్థుల విషయంలో మరింత కృషి చేయాలని వారు గుర్తు చేశారు. కావున హెడ్మాస్టర్లు ఈ అదనపు తరగతుల విషయంపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ గానీ, డీఈఓ గానీ, ఇతర అధికారులు గానీ ఆకస్మిక తనిఖీలు ఉంటాయని తెలిపారు. కావున తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రోత్సహించే విధంగా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

# కేజీబీవీ లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రదర్శన

## విద్యార్థినుల సృజనాత్మక ప్రతిభ

**బుక్కరాయసముద్రం,జులై16.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ లో బుధవారం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా వృత్తి విద్యా నైపుణ్య ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు నిత్యజీవితంలో ఉపయోగపడే వినూత్న ప్రాజెక్ట్ నమూనాలు రూపొందించి తమ సృజనాత్మకతను, నైపుణ్యాలను చాటారు. ప్రతి నమూనా పనితీరు, దాని ఉపయోగాలను విద్యార్థినులు సందర్శకులకు స్వయంగా వివరించి ప్రశంసలు అందుకున్నారు. జిల్లా బాలికల సమన్వయ అధికారి జీసీడి ఓ కవిత ప్రాజెక్ట్ నమూనాలను పరిశీలించారు. విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ, ప్రాజెక్టుల వెనుక ఉన్న ఆలోచనలు, వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. "ఇలాంటి వినూత్న ఆలోచనలతో మరింత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి" అని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల ప్రిన్సిపాల్ నాగవేణి ఉపాధ్యాయిని దివ్యవాణి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించి ప్రోత్సహించారు. కార్యక్రమం విజయవంతంగా సాగగా, విద్యార్థినులు రూపొందించిన నమూనాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.




# టమోటా రైతుల లకు గిట్టుబాటు ధర కల్పించండి

## రైతుల వేడుకోలు





**రాయదుర్గం,జూలై16.అక్షర టైమ్స్:–** రాయదుర్గం మండలంలో టమోటా రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో వర్షాలు రాక మరి ముఖ్యంగా ఉద్యానవన అధికారులు రైతులకు అవగాహన మరియు సూచనలు అందించడంలో తీవ్రంగా విఫలమయ్యారని పంటకు తెగుళ్ళ సోకి మచ్చలు ఏర్పడి లక్షల్లో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని టమోటా రైతు లు గిట్టుబాటు ధర లేక పొలంలోనే పారవేశామని కలిగించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పామిడి ప్రజాదర్బార్ లో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జయరాం

**స్థానిక ఎన్నికలలో కలసికట్లుగా పోరాడి విజయకేతనం సాధిద్దాం**

**పామిడి,జూలై16.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొని నాయకులు కార్యకర్తలు అందరికీ కలిసికట్టుగా పోరాడి స్థానిక ఎన్నికలలో విజయకేతనం ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ప్రజల నుండి వినతులను స్వీకరించి వాటి



పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి నేరుగా పరిష్కరించడం లేదా దీర్ఘకాలిక సమస్యలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని, ఇకమీదట నుంచి ప్రజా దర్బార్ కార్యక్రమం నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం నిర్వహించబడునని ఆయన తెలియజేశారు. అలాగే మనమందరము కలిసికట్టుగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను మెజార్టీతో గెలిపించుకుని గుంతకల్ నియోజకవర్గం నుండి నారాచంద్రబాబునాయుడుకి బహుమతిగా ఇవ్వాలని,అందుకోసం ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో కూటమి నాయకులందరూ కలిసికట్టుగా పోరాడాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. రైతులకు ప్రభుత్వం భారీ సబ్సిడీతో జొన్నలు కొర్రలు సద్దలు కందులు పెసులు, అలసందులు,ఆముదం తదితర తక్కువ వర్షపాతానికి పండే విత్తన దినుసులు ఇవ్వబడునని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సర్ జరిగిన తీరుపై నాయకులతో అడిగి తెలుసుకున్న శ్రీరామ్





**నియోజకవర్గ తెదేపా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన పరిటాల శ్రీరామ్**

**నోలింక్-అనామిలిస్ లో అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూసే బాధ్యత తెదేపా నాయకులదే**

**ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షల చెక్కును అందజేసిన శ్రీరామ్**

**ధర్మవరం,జూన్16.అక్షర టైమ్స్:-** గత 30 రోజులుగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్న తెదేపా కుటుంబ సభ్యులందరికీ పరిటాల శ్రీరామ్ అభినందనలు తెలియజేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పై స్థానిక ఎర్రగుంట సర్కిల్ లోగల తెదేపా కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని 19,730 ఓటర్ల యొక్క వివరాలు మరియు ఓటరు పేరు, బంధువుల పేర్లలో అచ్చులు,హల్లుల లో దొర్లిన పొరపాటు జరిగిన అనామిలిస్ ఓటర్లు 56,000 వేల మందికి సంబంధించిన అవసరమైన సర్టిఫికెట్లను సైతం ప్రతి ఒక్కరూ గుర్తించి బూత్ లెవెల్ అధికారికి అందజేయాలని పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. ఈనెల 30వ తేదీ వరకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూడాలని పరిటాల శ్రీరామ్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా రాష్ట్ర పార్టీ నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమాన్ని కూడా నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు విజయవంతంగా కొనసాగించాలని పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు సూచించారుబిపార్టీ కార్యకర్త కుటుంబానికి 5 లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేసిన పరిటాల శ్రీరామ్.ధర్మవరం పట్టణం సిద్దయ్యగుట్టకు చెందిన తెదేపా కార్యకర్త ఎర్రగుడి ధనుంజయ ప్రమాదవశాత్తు మరణించగా తెలుగుదేశంపార్టీ సభ్యత్వం ఉండటంతో 5లక్షల రూపాయల విలువ గల ఇన్సూరెన్స్ చెక్కును పరిటాల శ్రీరామ్ ధనుంజయ భార్య ఎర్రగుడి దుర్గమ్మకు అందజేశారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 72 వేల మంది తెదేపా సభ్యత్వం నమోదు చేసుకున్నారని,పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యుడు ప్రమాదవశాత్తు మరణిస్తే తెలుగుదేశం పార్టీ ఐదు లక్షల రూపాయలు అందజేస్తుందని దేశంలో ఇంత పెద్ద మొత్తంలో అందజేసే పార్టీ ఏదీ లేదని నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో నారా లోకేష్ సారథ్యంలో ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఆపద్బాంధవుడులా ఆర్థిక సాయం అందజేస్తున్నందుకు పరిటాల శ్రీరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చెక్కును అందుకున్న ఎర్రగుడి దుర్గమ్మ మాట్లాడుతూ నా భర్త మరణించిన పది హేను రోజుల్లోనే ఐదు లక్షల రూపాయలు చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి,తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి,పరిటాల శ్రీరామ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతిభావంతులకు గాలం.. హెచ్1బీ తరహాలో కే వీసా ప్రకటించిన చైనా ప్రభుత్వం

**హెచ్1బీ వీసాపై అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షించేందుకు ఇతర దేశాల యత్నాలు**

**నిపుణులకు వీసా ఫీజుల రద్దుకు బ్రిటన్ సర్కారు యోచన**




విదేశీ ప్రతిభావంతులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఫీజును అనూహ్యంగా లక్ష డాలర్లకు పెంచి ప్రతిభావంతులైన ఉద్యోగుల రాకకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రేక్ వేసిన వేళ.. అలాంటి ప్రతిభావంతులను ఒడిసిపట్టడానికి ఇతర దేశాలు సన్నద్ధమవుతున్నాయి. నిపుణులను తమ దేశానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. అమెరికా హెచ్1బీ తరహాలో చైనా కే వీసాను ప్రకటించింది. బ్రిటన్ కూడా ప్రతిభావంతులకు వీసా ఫీజును రద్దు చేయాలని నిర్ణయించింది. మరో భారత్ కూడా నిపుణులైన ప్రవాసీయులను తిరిగి స్వదేశానికి ఆహ్వానిస్తున్నది.

**కే-వీసా ప్రకటించిన చైనా**

తన ఇమిగ్రేషన్ రూల్స్‌లో చైనా స్టేట్ కౌన్సిల్ భారీ మార్పులు చేసి కొత్తగా కే-వీసాను ప్రకటించింది. సైన్స్, టెక్నాలజీ, ఇతర స్టెమ్ రంగాల్లోని యువ విదేశీ ప్రతిభావంతులను ఆకర్షించడమే లక్ష్యంగా దీనిని ప్రకటించింది. ఈ కే-వీసాను చాలా సులభంగా పొందవచ్చునని తెలిపింది. దీనికి స్థానిక కంపెనీల స్పాన్సర్ షిప్ అవసరం ఉండదు.

**నిపుణులకు బ్రిటన్ స్వాగతం**

మొన్నటి వరకు వలస ఉద్యోగులను ఎలా పంపాలా అని కిందామీద పడిన యూకే ప్రభుత్వం హఠాత్తుగా యూటర్న్ తీసుకుంది. నిపుణులను అందిపుచ్చుకోవడానికి బ్రిటన్ ముందడుగు వేస్తున్నది. విదేశీ నిపుణుల కోసం కొన్ని వీసా ఫీజులను రద్దు చేయాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ యోచిస్తున్నారని ఫైనాన్షియల్ టైమ్స్ వార్తా కథనాన్ని ప్రచురించింది. దేశ ఆర్థిక స్థాయిని పెంచే సైంటిస్టులు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే స్టార్మర్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ టాలెంట్ టాస్క్ ఫోర్స్' చురుకుగా పనిచేస్తున్నదని తెలిపింది. ప్రపంచంలోని టాప్ 5 యూనివర్సిటీల్లో చదివిన వారిని, వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మక బహుమతులను గెల్చుకున్న వారికి వీసా ఫీజును సున్నాకు తగ్గించాలని వీరు యోచిస్తున్నారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంచే ప్రయత్నంలో ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించే ఆలోచనలపై పనిచేస్తోందని, నెంబర్ 10 డౌన్‌టౌన్ స్ట్రీట్‌లో, ట్రెజరీ లోపల జరిగిన చర్చలపై వివరించిన వ్యక్తులను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. 'విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలి' విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలంటూ పీఎంవో కార్యాలయం ముఖ్య అధికారి డాక్టర్ పీకే మిశ్రా పిలుపునిచ్చారు. 'కెపాసిటీ బిల్డింగ్ కమిషన్'లో భాగంగా ప్రతిభావంతులైన ప్రవాస భారతీయులను భారత్‌కు తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు.

**హెచ్-1బీ ఫీజు పెంపు నుంచి డాక్టర్లకు మినహాయింపు?**

**వైట్ హౌస్ ప్రతినిధి అంచనా**

ట్రంప్ ప్రభుత్వం తాజాగా పెంచిన హెచ్-1బీ వీసా ఫీజు నుంచి డాక్టర్లకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు వైట్ హౌస్ సోమవారం వెల్లడించింది. గ్రామీణ అమెరికాలో ఇప్పటికే ఉన్న డాక్టర్ల కొరతను దృష్టిలో ఉంచుకుని దిగ్గజ వైద్య సంస్థలు వ్యక్తం చేసిన ఆందోళనను పురస్కరించుకుని ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్ హౌస్ అధికార ప్రతినిధి టేలర్ రోజెర్స్ బ్లూమ్‌బర్గ్ న్యూస్‌కి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవకులకు తీవ్ర కొరత ఉన్న కారణంగా దవాఖానలకు డాక్టర్ల నియామకాల కోసం హెచ్-1బీ ప్రోగ్రామ్ అత్యంత కీలకంగా మారింది. పెద్ద దవాఖానలు డాక్టర్లను, హెచ్-1బీ ప్రోగ్రామ్ ద్వారా స్పాన్సర్ చేస్తుంటాయి. తమ వైద్య శ్రామిక శక్తిలో అంతర్జాతీయ మెడికల్ గ్రాడ్యుయేట్లు కీలక భాగస్వాములని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబీ తెలిపారు. డాక్టర్ల కొరత ఉన్నట్లు గుర్తించిన ప్రదేశాలలో 7.6 కోట్ల మందికి పైగా అమెరికన్ పౌరులు నివసిస్తున్నట్లు సమాచారం.

# ఆపిల్స్‌లో ఎలాంటి విటమిన్లు ఉంటాయో తెలుసా..? ఈ సమస్యలకు మాత్రం రామబాణమే..!




చెప్పాలంటే..ఆపిల్స్ మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అందుకే రోజుకో ఆపిల్ తింటే డాక్టర్‌తో అవసరమే ఉండదని వైద్యులు కూడా చెబుతుంటారు. అలాంటి ఆపిల్‌లో లభించే విటమిన్లు, పోషకాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఆపిల్స్ ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు ఎలా ఉపయోగపడతాయి..? అవన్నీ మనకు ఎందుకు మంచివో ఇప్పుడు చూద్దాం... ఆపిల్.. ఈ చిన్న పండు ఆరోగ్యానికి అమృతాన్నిచ్చే శక్తులను కలిగి ఉందని చెబుతారు. ఆపిల్స్ రుచికరమైనవి మాత్రమే కాదు, వాటి విటమిన్లు, పోషకాలు వాటిని ఆరోగ్య బూస్టర్‌గా చేశాయి. అందుకే రోజుకో ఆపిల్ తింటే డాక్టర్‌తో అవసరమే ఉండదని వైద్యులు కూడా చెబుతుంటారు. అలాంటి ఆపిల్‌లో లభించే విటమిన్లు, పోషకాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఆపిల్స్ ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు ఎలా ఉపయోగపడతాయి..? అవన్నీ మనకు ఎందుకు మంచివో ఇప్పుడు చూద్దాం

**ఆపిల్స్ ఉండే ఉండే ముఖ్యమైన విటమిన్లు:**

ఆపిల్.. మంచి పోషకాలతో కూడిన పండు. ఇందులో వివిధ రకాల విటమిన్లు ఉంటాయి. ఆపిల్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అదనంగా , ఆపిల్స్‌లో విటమిన్ ఎ, విటమిన్ ఇ , విటమిన్ కె, విటమిన్ బి కాంప్లెక్స్ కూడా ఉంటాయి.???

**21రోజులు క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో జరిగేదిఇదే**

ఆపిల్స్‌లోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. యాపిల్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బరువు తగ్గడం నుండి మధుమేహం వరకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఆపిల్స్ లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఆపిల్స్ తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండి ఉంటుంది. అనవసరంగా తినడం తగ్గుతుంది. ఇంకా, ఆపిల్స్ లో పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి

# చక్కటి కంటి చూపు అనేది వెలుగునిస్తుంది

**ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప**



**ధర్మవరం,జులై16.అక్షర టైమ్స్:-** చక్కటి కంటిచూపు అనేది అందరికీ వెలుగునిస్తుందని ఆప్తారామిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని గొట్లూరు జడ్పీ హెచ్ఎస్ పాఠశాల యందు 131 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం వారికి వైద్య చికిత్సలు అందించగా కేవలం నలుగురికి మాత్రమే కంటి అద్దముల అవసరం ఉన్నదని వారు తెలియజేశారు. తదుపరి కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. త్వరలో ప్రభుత్వం ద్వారా అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు. తదుపరి కంటి సంరక్షణ గూర్చి వాటి ఆవశ్యకత గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డి, మలేరియా అసిస్టెంట్ ఆంజనేయులు, ఏఎన్ఎం నీరజ, హెడ్మాస్టర్ జగన్నాథం, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించండి డివిఎంసి



**రాయదుర్గం,జూలై16.అక్షర టైమ్స్:-** దాదాపు 1100 పైగా విద్యార్తులున్న రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బత్రూమ్స్ లు తక్కువగా ఉండటం ముఖ్యంగా ఆరో ప్లాంట్ ఉన్న రిపేరి లో ఉండటం విద్యార్తులకు ఇబ్బందిగా మారింది జిల్లా లోనే అతి పెద్ద అనంతపురం తరువాత రాయదుర్గం రెండో కోలేజీ గా గుర్తింపు పొందినది అని అన్నారు. జిల్లా ఎస్సి, ఎస్ట్ విజిలన్స్ మరియు మానెటరింగ్ కమిటీ సభ్యు డు డా. బి. వెంకట రమణ రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజి లో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన తనిఖీ చేసి విద్యార్తులను వంటకాల రుచికరంగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుచుకున్నారు వారు భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.మెనూ పరిశీలన: కళాశాల గోడపై మధ్యాహ్న భోజన మెనూ చార్ట్ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని రికార్డులను తనిఖీ చేశారు.నాణ్యత పరిశీలన: అన్నం, పప్పు, కూరగాయలు తాజాగా ఉన్నాయా నాణ్యమైన బియ్యం వాడుతున్నారా గుడ్లు, చిక్కీలు సక్రమంగా ఇస్తున్నారా అని స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర బలహీన వర్గాల విద్యార్థులతో విడిగా మాట్లాడి భోజనం సరిపోను ఇస్తున్నారాఏదైనా వివక్షలు ఎదురవుతున్నాయా అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.తాగునీటి సదుపాయం పరిశుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు తనిఖీ సమయంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ లక్ష్మీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో విద్యార్థులకు నాణ్యతా లోపించకుండా మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వలంటీరి ఆర్గనైజేషన్ సభ్యులు ఎస్ కె అబ్దుల్లా కె కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

# వినయ్ కుటుంబానికి తిప్పేస్వామి పరామర్శ

**టీడీపీ అండగా ఉంటుందని భరోసా**



**మడకశిర,జూలై16.అక్షర టైమ్స్:-** మడకశిర పట్టణంలోని తేరు వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గోవిందరాజులు (బజ్జీల బుజ్జి) చిన్న కుమారుడు వినయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హుటాహుటిన మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా గోవిందరాజులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన, ఈ క్లిష్ట సమయంలో తెలుగుదేశం పార్టీతో పాటు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పార్టీ నాయకులు అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా కల్పించారు.అనంతరం మడకశిర ఎస్సై కృష్ణారెడ్డికి ఫోన్ చేసి ప్రమాదానికి కారణమైన లారీని వెంటనే స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించాలని, ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని సూచించారు.పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆసుపత్రిలోనే ఉండి వైద్యులతో సమన్వయం చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ స్పందనకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పామిడిలో 29న గురుపౌర్ణమి పూజోత్సవంకి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు ఆహ్వానించిన

**సీనియర్ కళాకారుడు పుంజాకృష్ణారావు**



**పామిడి,జూలై16.అక్షర టైమ్స్:-** స్థానిక పెన్నానది నడిబొడ్డున వెలసిన శ్రీషిరిడి సాయిబాబా దేవాలయ సన్నిధి యందు ఈనెల 29 బుధవారమున గురుపౌర్ణమి మహోత్సవానికి సీనియర్ కళాకారుడు, పాత్రికేయుడు పుంజా.కృష్ణారావు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మరియు ఆయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ లను ఆహ్వాన పత్రికను అందించి గురుపూజమహోత్సవంలో పాల్గొనవలసిందిగా కోరారు.29న వేదపండితులచేత వేకువ జామున 5 గంటల నుండి సాయిబాబాకు అభిషేకాలు అర్చనలు సరళీపూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బాబాకు ప్రీతికరమైన హారతుల సేవాకార్యక్రమం ప్రత్యేకంగా జరుగునని, ప్రతిఏటా మాదిరిగా 3,000 మందికి పైగా ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో పాల్గొనవలసిన భక్తాదులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి బాబా గారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది.

# రూరల్ పోలీస్ స్టేషన్‌కు నూతన సీఐగా డీవీ నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**తాడిపత్రి,జూలై16.అక్షర టైమ్స్:-**రూరల్ పోలీస్ స్టేషన్ లో నూతన సీఐ గా డీ.వీ నారాయణ రెడ్డి గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంటానని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన డీవీ నారాయణ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.